తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

బుధవారం
28 ఆగస్టు 2024

పేజీలు : 08




# నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాలకు అనుమతులు




- మెడికల్ దుకాణాల్లో కనిపించని ఫార్మసిస్టులు
- అద్దెకు ఫార్మసిస్టుల ధ్రువ పత్రాలు
- తలనొప్పికి మందులు ఇవ్వమంటే కడుపు నొప్పికి మందులు ఇస్తున్న మెడికల్ దుకాణాల యజమానులు
- గాల్లో కలుస్తున్న ప్రజల ప్రాణాలు.
- అవినీతి మత్తులో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు

కొల్చారం (జనంసాక్షి)

మెడికల్ దుకాణాల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది అంగట్లో కూరగాయల ఫార్మసిస్టు ధ్రువపత్రాలు అద్దెకు దొరుకుతున్నాయి. అవినీతికి వత్తాసు పలుకుతున్న ఔషధ నియంత్రణ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాలకు అనుమతులు ఇస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని వ్యక్తులు మెడికల్ దుకాణాలలో మందులు విక్రయిస్తున్నారు దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. అయినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఫిర్యాదులు చేస్తే మొక్కుబడిగా ఔషధ నియంత్రణ శాఖ జిల్లా అధికారి అమెరికాల దుకాణాల యూనియన్ నాయకునితో కలిసి వచ్చి మొక్కుబడి తనిఖీలు నిర్వహించి వెళు_న్నారు. దీంతో మెడికల్ మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోయింది. యూనియన్ నాయకులే మెడికల్ దుకాణాల యజమానులకు అద్దెకు ఫార్మసిస్టుల ధ్రువపత్రాలు అందజేస్తుండడం లైసెన్స్ లో రెన్యువల్ నూతన లైసెన్స్ ఇప్పించడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులకు దుకాణాల యజమానులకు మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. దీంతో మెడికల్ దుకాణాలు గ్రామాల్లో పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి. ఎంబిబిఎస్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ తో ఇవ్వాల్సిన మందులు సైతం ఇలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్నారు. తలనొప్పి వస్తుంది మందులు ఇవ్వమని మెడికల్ దుకాణాలకు వెళితే మెడికల్ దుకాణాల యజమానులు కనీస అవగాహన లేకుండా కడుపునొప్పి మాత్రలేస్తున్నారు. 6లో..



# డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలి

## డంప్ యార్డు ముందు గ్రామస్తులు ఆందోళన

**సంగారెడ్డి, ఆగష్టు 27, (జనం సాక్షి)**

తమ గ్రామంలోని డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని సంగారెడ్డి మండలంలోని ఫసల్ వాది గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మంగళవారం సంగారెడ్డి పట్టణ ప్రాంతం నుండి సేకరించిన చెత్తను ఫసల్ వాది గ్రామంలో వేయొద్దంటూ సంగారెడ్డి డంప్ యార్డ్ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ..డంప్ యార్డ్‌తో గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటు చేసిన డంప్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో గ్రామస్తులు చింతల సాయన్న, వార్డ్ సభ్యులు మురళి,ప్రవీణ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, మహేందర్ గౌడ్,గొడుగు గోపాల్, రాములు,సత్యగౌడ్,గొల్ల మల్లేశం, లింగమయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా కొమ్మూరి

## తపస్ పల్లి రిజర్వాయర్ నీటి విడుదలతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చేర్యాల ఆగస్టు 27 (జనంసాక్షి):



చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, బచ్చన్నపేట మండలాల ప్రాంతంలో రైతులు వర్షాలు పడతాయి అనే ఆశతో వరి, పత్తి ఇతర పంటలు అధికంగా వేశారు. కానీ వర్షాలు వర్షాలు పడకపోవడం, బోరులో కూడా నీరు తగ్గడం వలన పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇటీవల ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి తపాస్ పల్లి రిజర్వాయర్‌ను నింపవలసిందిగా కోరారు. అధికారులు వెంటనే స్పందించి గత రెండు రోజుల నుండి గోదావరి జలాలను తపస్పల్లి రిజర్వాయర్ లోకి వదిలారు. 6లో..

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మక్తల్ ఆగస్టు 27 (జనంసాక్షి)**




తెలంగాణ రాష్ట్ర సైకలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాల బాలికలకు రెండు కి.మీ రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రథమ స్థానం పొందిన అనిత, ద్వితీయ స్థానం పొందిన జయలలితను రాష్ట్రస్థాయి ఖే లో ఇండియా రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలకు నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఎంపిక చేశారని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ ప్రిన్సిపల్ మై బోలి తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా( సౌత్ జోన్) సైకలింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు వచ్చే నెల 13 నుండి 15 వరకు నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా మహిళా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. 6లో..

# గణేష్ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ బ్యూరో, ఆగష్టు 27(జనం సాక్షి):**



మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ మీటింగ్ మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ మెదక్ పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. డి ఉదయ్ కుమార్ రెడ్డి విచ్చేసినారు. ఈ సందర్బంగా జిల్లా జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. మెదక్ జిల్లా చాలా ప్రశాంతమైన జిల్లా అని గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. వినాయక మండపాల నిర్వాహకులకు మండపాల నిర్వహణకు పర్మిషన్లు కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ కు సహాయంగా ఉండి గణేష్ పండుగను ఆనందంగా నిమర్జనం చేయాలని మండపాల నిర్వాహకులకు తెలిపారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద అసంగీక కార్యకలాపాలు జరిపితే కఠిన చర్యలు 9 రోజులు మండపాల వద్దకు రాత్రి పోలీస్ పెట్రోలింగ్ ఈ సంవత్సరం వినాయక చవితి నవ రాత్రులు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి విగ్రహాల స్థాపనతో ప్రారంభమై సెప్టెంబర్ 17 న శోభాయాత్ర ఊరేగింపుతో ముగుస్తుంది. ఇట్టి శోభయాత్ర జరుపుకోను సమయంలో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని కులాల మత పెద్దలతో షాద నగర్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినామాని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగలలో గణేష్ పండుగ ఒకటని గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదని,

మిగతా6లో



## ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండ

### బీఆర్ఎస్ నాయకుడు చేతి రెడ్డి సందీప్ రెడ్డి

**చేర్యాల ఆగస్టు 27 (జనంసాక్షి) :**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని బీఆర్ఎస్ నాయకుడు చేతిరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. చేర్యాల మండల కేంద్రానికి చెందిన తుంగ శివాజీ గౌడ్ కు గత కొంతకాలం క్రితం కిడ్నీ ఆపరేషన్ కాగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయగా రూ. 60 వేలు మంజూరయ్యాయి. అట్టి చెక్కును మంగళవారం సందీప్ రెడ్డి చేతుల మీదుగా శివాజీకి అందజేశారు.



## విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్

**చేర్యాల ఆగస్టు 27 (జనంసాక్షి) :**

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య చేర్యాల డివిజన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిందని భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘంగా చరిత్రపుటల్లో నిలిచిందని దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అలాంటి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ప్రతి సంవత్సరం విద్యార్థుల నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొని సభ్యత్వాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల పక్షాన గల్లి నుండి ఢిల్లీ వరకు పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులను సంఘటితం చేస్తూ పోరాటం నిర్వహిస్తుందని తెలియజేశారు అదే విధంగా విద్యా కాషాయకరణ వ్యతిరేకంగా విద్యా కార్పొరేట్ కారణకు వ్యతిరేకంగా ఈవ్ టీజింగ్ ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఉద్యమిస్తుందని తెలిపారు. ఘనమైన చరిత్ర కలిగిన విద్యార్థి సంఘంలో విద్యార్థులు చేరాలని పిలుపునిచ్చారు. గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎద్దు కార్తీక్, మండల కన్వీనర్ యాసిన్, తేజ, శ్రావణి, శివాని, అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 27 (జనం సాక్షి)**



జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల శిల్ప వెంచర్ లోని సంజీవని హనుమాన్ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం సంజీవని హను మాన్‌ను అలాగే శివ లింగానికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం, మంగళవారం స్వామివారి దర్శనానికిభక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. భక్తులకు ఆలయ అర్చకులు వేద వ్యాస్, చంద్రశేఖర్లు పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తారు.

# డీఆడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలి

### తెలంగాణ జనసమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష



**వనపర్తి,ఆగష్టు27(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్ కల్చర్ విస్తృతంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డీఅడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీజేఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చాప కింద నీరు లాగా విస్తరిస్తున్న డ్రగ్స్ కల్చర్‌తో యువత ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల వాడకం పెరిగిపోయిన దృష్ట్యా అన్ని విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్ కల్చర్‌తో యువశక్తి నిర్వీర్యమవుతుందని, వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నుంచి బయటపడేందుకు దోహదపడే డీ అడిక్షన్ కేంద్రాలు కేవలం ఆల్కహాల్ ను మాన్పించే కేంద్రాలుగానే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికట్టడానికి పాలకులు, ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వీటితోపాటు నార్కోటిక్స్, డ్రగ్ కంట్రోల్, పోలీస్ నిఘా విభాగం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్లు తీవ్రం చేసి డ్రగ్స్ వ్యాప్తిని నిరోధించి, మాఫియా నుండి యువతను, విద్యార్థులను కాపాడాలని కోరారు. పాఠశాల, కళాశాలలో ఎక్కువగా పేదవారు నివసించే బస్తీలలో, వాటి చుట్టుపక్కల ఉండే విద్యా సంస్థల సమీపంలో నిఘా పెంచి, యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల అమ్మకాలను, వాటిని సేవిస్తున్న వారిని కట్టడి చేయకుంటే సమాజంలో అకృత్యాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

## కాసోజు వెంకట్ నారాయణ చారి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి ఆగస్ట్ 27(జనం సాక్షి )**

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో కాసోజు వెంకట్ నారాయణ చారి (వడ్ల చిన్నోడు) (48), అకస్మాత్తుగా మరణించాడు. మృతి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య వెంకట నారాయణ చారి పార్థివ దేహానికి సందర్శించి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఆర్థిక సాయం చేసిన వారిలో మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య 3000 రూపాయలు, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్,1000, మాజీ వార్డు సభ్యులు ఆంజనేయులు,500. కల్వకుర్తి బీజేపీ రాంరెడ్డి 2000, ప్రశాంత్ రెడ్డి 2000, ముత్యాల నరేష్ 1000, విష్ణువర్ధన్ రెడ్డి 1000, చెంది ప్రశాంత్ 1000, కోదండపాణి 1000, ఎల్ఐసి శీను గౌడ్ 1000, ముత్యాల రమేష్ 500, వెంకటయ్య500, మల్లయ్య 500, ఆటో జంగయ్య 500, నాప శివసేన 500, ఆటో శ్రీను 500, తాడేం జంగయ్య 500 మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య జ్యోతికి 17000 రూపాయలు అందజేశారు.మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎముక ఈదమయ్య, ఎ.యాదయ్య, పి. శేఖర్ గౌడ్, సీ. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య..!

**పెబ్బేరు ఆగస్టు 27 (జనం సాక్షి)**



నీటిపారుదల శాఖలో విధులు నిర్వహించి రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండారెడ్డి ఆత్మహత్య పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం పెబ్బేరు మండలం రంగాపూర్ కృష్ణానది పుష్కర్ ఘాట్ వద్ద కొండారెడ్డి (82) మృతదేహం లభ్యమైనదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా కొవ్వూరు గ్రామానికి చెందిన కొండారెడ్డి చాలా కాలం హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. వ్యక్తిగత, అనారోగ్య కారణాలతో ఇంటి నుండి బయలుదేరిన వృద్ధుడు కొండారెడ్డి హైదరాబాద్ బస్ స్టేషన్ నుండి బస్సులో బయలుదేరి కృష్ణానది బీచ్ వద్ద దిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సీసీ కెమెరాలు పరిశీలించి వాకప్ చేశామని వారు తెలిపారు. సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. మృత్యుడు కొండారెడ్డికి భార్య ఇందిరతో పాటు ఇద్దరు కుమారులు వెంకట్రామిరెడ్డి రాఘవరెడ్డి ఉన్నారు. అందరూ ఉన్నతంగానే ఉన్నారని, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎఎస్ఐ జయరాములు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఉట్టి కొట్టిన చిన్నారి భవితేజ్

**పెబ్బేరు ఆగస్టు 27 (జనం సాక్షి)**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఉట్టి కొట్టి వైనమోనిభవితేజ్ పెద్దల ప్రశంసలు పొందారు. శ్రీకృష్ణుని లీలలు అమోఘం అన్నట్లుగా చిన్నారి భవితేజ్ ఉట్టి కొట్టడం పట్ల పెద్దలు సంపూర్ణంగా ఆశీర్వదించారు. చిన్న వయసులోనే ఉట్టి కొట్టడం శుభప్రదం అంటారు ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు గౌని వేమారెడ్డి, డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, సాయి రెడ్డి, ఆర్టిస్ట్ వేణు, భాస్కర్ రెడ్డి, మేకల ఎల్లయ్య, వైనమోని బాలరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక కార్యాలయంలో ఉద్యోగుల కొరత..!

**పెబ్బేరు ఆగస్టు 27 (జనం సాక్షి)**

పెబ్బేరు పురపాలక కార్యాలయంలో ఉద్యోగుల కొరత కనిపిస్తుంది. వనపర్తి జిల్లాలోని అతి పెద్దదైన పెబ్బేరు మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో ఉద్యోగులు లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం జూనియర్ అకౌంట్ ఆఫీసర్ డిప్యూటేషన్‌పై కొనసాగుతున్నారు. అదేవిధంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి నుండి వచ్చినప్పటికీ ఫుల్ చార్జ్ వనపర్తి. దీంతో పాటు పెబ్బేరు కొత్తకోట ఆత్మకూరు అమరచింత చూసుకోవాలి. ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు ఖాళీగా ఉన్నాయి. నాలుగు వార్డు ఆఫీసర్లు ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. పూర్తిస్థాయిలో ఉద్యోగులు ఉన్నట్లయితే ఉన్నటువంటి ఉద్యోగులకు ఒత్తిడి భారం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. బదిలీల ప్రక్రియ కొనసాగుతున్నం వల్ల పూర్తిస్థాయిలో ఉద్యోగులు వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు తెలిపారు.



## కవితకు బెయిల్ హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**కృష్ణ ఆగస్టు 27 (జనం సాక్షి)**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను (153 రోజులు) అంటే 5 నెలలు తీహార్ జైల్లో ఉన్న అందరికీ ఈ విషయం,సంగతే తెలిసిందే, అయితే ఏలాంటి నేరారోపణ లేని ఎమ్మెల్సీ కవితకు సుప్రీమ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కృష్ణ మండలంలోని కున్సి గ్రామ బి,ఆర్ఎస్, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోమ్ నాథ్ గౌడ్, సిద్రమ్, సాయిబాన్న, భీమ్, తదితరులు పాల్గొన్నారు.

# పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేయాలి

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు దళిత సంఘాలు నాయకులు**



**కృష్ణ ఆగస్టు 27 (జనం సాక్షి)**

కృష్ణ మండలం కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నాలో పాల్గొన్న ఆత్మకూరు ఎమ్ఆర్పిఎస్ నాయకులు అనంతరం మాట్లాడుతూ..దళితుల పెళ్లిని అడ్డుకొని అవమాన పరిచిన పూజారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ..కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలో పూజారిగా పనిచేస్తున్న బ్రాహ్మణ కులానికి చెందిన ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా, ప్రభుత్వ ఉద్యోగం చెస్తున్న చక్రపాణి అనే వ్యక్తి ఈ నెల ఆగస్టు 18వ తేదీ ముడుమాల్ గ్రామంలోని దళిత యువజంట ఓబులేష్ అంబిక వివాహాన్ని ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి మఠంలోపల జరగనివ్వకుండా మఠం బయటే చేసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తూ దళిత యువజంటను అవమాన పరచడం జరిగిందని, స్వయానా అతను ఒక ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అగ్రకులాల అహంకారంతో పూజారి చక్రపాణి ఆ దళిత యువజంట పెళ్లిని గుడిలో జరగ నివ్వకుండా పైగా ఇలా ఆదేశించిన పూజారి చక్రపాణిని వెంటనే అరెస్టు చేసి ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం.. అని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.అరెస్టు చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శ్రీనివాస్, కృష్ణా మాదిగ, సోంబాబు మాసన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎనుముల కిషోర్ కుమార్, బాబు జగ్జీవన్ రామ్ అధ్యక్షుడు టి.జానకిరాములు, కేవిపిఎస్ ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల గృహం సందర్శించిన విద్యార్థులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ 7వ తరగతి విద్యార్థులు క్షేత్ర స్థాయి పరిశీలనలో బాగంగా మంగళవారం పటణంలోని వయోవృద్ధుల గృహన్ని సందర్శించారు. వృద్దులతో విద్యార్థులు వారితో కలసి కొంత సేపు ముచ్చటించారు. వారు విద్యార్థులకు కథలు చెప్పారు. పాటలు పాడి వినిపించారు. పిల్లలను చూస్తే వారిమనువల్లు,మనుమరాలు చూసినట్లు ఉంది అని వాపోయారు. మీ ఇంటిలోని వృద్దులను మంచిగా చూసుకోవాలని చెప్పారు. పిల్లలు డబ్బులు జమ చేసి గోడ గడియారం, ఇడ్లి కుక్కర్, దోశ పెనం వారికి అందచేశారు. కార్యక్రమానికి ముఖ్యకారకులైన తెలుగు పండిత్ సురేందర్ గౌడ్ ను పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప,సురేందర్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ప్రతిష్టాపన ఉత్సవాలు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయం లో శిఖర కలశం,ధ్వజ స్థంబ,బొడ్రాయి ప్రతిష్ఠ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి.గో పూజ, ధ్వజారోహన, యాగశాల ప్రవేశం, శిఖర కలశం, బొడ్రాయి, జల్దిబిందే శోభాయాత్ర, పుణ్యవాచకం మహా సంకల్పం, పంచ దాన్యాడివాసం, జలాడివాసం, కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం కలశ స్థాపన, గణపతి పూజ,అష్టదిక్పాలకుల పూజ, నాంది స్థాపన,ప్రతిష్టాపన హెూమాలు, పూర్ణాహుతి, దా న్యాడివాసం, మహనై వేద్యం, మహామంగళహారతి, శయనాధివాసం, మహామంగల హారతి, అష్టావధానం భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం చేశారు.ప్రారంభ ఉత్సవాలకు భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా 28న బుధవారం ఉదయం యాగశాల ప్రవేశం,ప్రతిష్టాపన హెూమం, 11గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయ ధ్వజ స్తంభం, శిఖర కలశం, బొడ్రాయి యంత్ర ప్రతిష్టాపన అనంతరం పూర్ణాహుతి శిర్వచనం, అనుగ్రహ సందేశం మధ్యాహ్నం మహా నైవేద్యం, మహ మంగళ హారతి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## మానవాళి మనుగడకు చెట్లు అవసరం

**కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగార్జున**

**కల్వకుర్తి ఆగస్ట్ 27(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగార్జున జన్మదిన సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం దృశ్య వివిధ రకాల వ్యాధులు నివారించడంలో మొక్కలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## లైన్ వాడలో వైద్య శిభిరం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలోని లైన్ వాడలో మంగళవారం నేషనల్ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో జీరియాట్రిక్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తయాబా బేగం,యునాని మెడికల్ ఆఫీసర్ ,ఫార్మసిస్ట్ లక్ష్మీనారాయణ జోషి ఏఎన్ఎంబి ఎస్.సువిషేశమ్మ, బాల మని, శ్రీదేవి, భాగ్యమ్మ. మమత చందరాయ పాల్గొన్నారు. ఈ శిబిరంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ నాయక్ ఆధ్వర్యం వయో వృద్దులకు అన్ని రకాల ఆరోగ్య సమస్యలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

## లోకపల్లిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలం లోకపల్లి వేణుగోపాల స్వామి ఆలయం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి శ్రీకృష్ణుని దొలా రోహణం కన్నుల పండువగా జరిపారు.మంగళవారం ఉదయం స్వామి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణు డు అత్యంత ప్రియమైన గోవును ప్రత్యేకంగా వైభవంగా పూజించారు. అనంతరం చిన్నారులు గొల్లభామల వేశాధారణలో నృత్యాలు చేసి ఉట్టి పగుల గొట్టారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో యాదవ కుటుంబాలు,భక్తులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు



## రోడ్డుపై పడిన గుంతను పూడ్చిన బెజ్జంకి పోలీసులు

**సిద్దిపేట బ్యూరో ఆగష్టు 27 (జనం సాక్షి)**



బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామం రహదారి పై పడిన గుంత ప్రమాదాలకు కారణం అవుతుందని తెలుసుకొని రోడ్డు ప్రమాద నివారణ చర్యల భాగంగా బెజ్జంకి పోలీసులు స్పందించి వెంటనే ఆ గుంతను పుడ్చడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్రావు, పిసి శ్రీనివాస్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ కరాటే క్రీడాకారులకు బహుమతులు

**చేర్యాల ఆగస్టు 27 (జనంసాక్షి):**



ఈనెల 24, 25,26వ తేదీలలో జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో పచ్చిమ బెంగాల్ రాష్ట్రములోని కలకత్తా స్పొట్ గార్డెన్ లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే సెమినార్ల కు 18 దేశాల నుండి 600 మంది కరాటే క్రీడాకారులు వివిధ కేటగిరీలలో హాజరయ్యారని తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది హాజరై ఈ శిక్షణలో పాల్గొన్నట్లు కరాటే చీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. ఎస్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య న్యాయ నిర్ణేతలుగా జెకెఎస్ వరల్డ్ చైర్మన్ యమగోచి బ్లాక్ బెల్ట్ ఏడవ డాన్ జపాన్ హాజరైయ్యారు. ఇంటర్నేషనల్ కరాటే టోర్నీలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ధ్రువీకరణ పత్రాలు, మెడల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ సిల్వర్ మెడల్ జే. నాగరాజు (హైదరాబాద్), చేర్యాల మండలానికి చెందిన సిహెచ్ రాజకుమార్, సిహెచ్ అభినవ్, సిద్దిపేటకు చెందిన ఆస్మా, హరిథ, అబ్దుల్ లకు వివిధ రకాల జ్ఞాపికలు అందజేశారు.



## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి

**కల్వకుర్తి ఆగస్ట్ 27(జనంసాక్షి)**

కల్వకుర్తి పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా మండల, తాలూకా ,జిల్లా, రాష్ట్ర స్థాయిలలో యువజన కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని కల్వకుర్తి నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో యువకులు ఓటింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి గతంలో ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా వంశీచంద్ రెడ్డి ఇక్కడ నుండి పోటీ చేసి గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో యువకులు ఓటింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలాది శివకృష్ణ, వాసు రామ్ నాయక్ ,మేకల స్వామి, ఇర్ఫాన్ సిద్ధికి, ప్రవీణ్ నాయక్, తులసిరాం, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**మక్తల్ ఆగస్టు 27 (జనంసాక్షి)**

జాతీయ క్రీడల దినోత్సవాన్ని విజయవంతం చేయండని అధ్యక్షుడు తాన్ సింగ్, కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్చంద్ హాకీ క్రీడాకారుని జన్మదిన మరియు 13 వ జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు, పీడీలు, పీఈటీలు, క్రీడాభిమానులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరము జాతీయస్థాయి క్రీడాకారులకు, క్రీడా పాఠశాలకు ఎంపికైన బాలబాలికలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాన్ సింగ్, బి.గోపాలం, పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన కేశం నాగరాజు గౌడ్

**ఆత్మకూర్ ఆగస్టు 27 (జనం సాక్షి)**

అమరచింత మండల కేంద్రంలో మృతుల కుటుంబాలను పరామర్శించి అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు చాంద్ పాషా హరిజన్ హనుమంతులకు చొప్పున మృతుల కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు అయుబ్ ఖాన్ మండల అధ్యక్షులు ఈజీ మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, అధ్యక్షులు జయ ప్రకాశం, మైపాల్, శ్యాం కుమార్, బీస్ రెడ్డి, గోపి, విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పెబ్బేరు విద్యుత్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి

**పెబ్బేరు ఆగస్టు 27 (జనం సాక్షి)**

పెబ్బేరు మండలం విద్యుత్ ఏఈగా కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం బాధ్యతలు గతంలో ఏయిగా పనిచేసిన కవిత శ్రీరంగాపూర్ మండలం బదిలీ కాగా సుమారు ఆరు నెలలపాటు జేఈ అభిలాష్‌తో కొనసాగింది. నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం నుండి ఎఈగా విధులు నిర్వహించిన కిరణ్ కుమార్ రెడ్డి బదిలీ అయి పెబ్బేరు మండలంలో బాధ్యతలను స్వీకరించారు.

# బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ

**లింగాల, ఆగస్ట్ 27 ( జనం సాక్షి)**

బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతిజ్ఞ చేయటం జరిగింది.ఇందులో భాగంగా కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ ఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం. పద్మన పల్లి, లింగాల కేజిబీవీలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులతో గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయటం జరిగింది.అదే విధంగ సురాపూర్ గ్రామం లో బాల్య వివాహాలు చేయరాదు అని వివిధ కుటుంబాల వారికి కౌసిలింగ్ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర వాసిని, మా కుటుంబంలో గాని, మా గ్రామంలో గాని, మా పట్టణంలో గాని బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పనిచేస్తాను. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి మరియు 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదు. అది చట్ట ప్రకారం నేరం. దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్ళి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతా రు. బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటిగురించి తెలియజే స్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసి నా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికా రులకు అనగా "చైల్డ్ లైన్" 1098 కి, పోలీస్ శాఖ-100కు, కోనేరు కొనేర్ సంస్థ వారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దారుకు, చైల్డ్ డెవల ప్మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఒ , బిబిఎ



హెల్ప్ లైన్ నెంబరు 18001027222 వారి కి, అంగన్వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజాప్రతినిధులకు తక్షణమే సమాచారం అందిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్య క్రమంలో సురాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి లలిత, అంగన్వాడి టీచర్ మహ్మద్ బీ. శారద ఎస్ ఓ, ఉపాధ్యాయ బృందము రజిత, వర్ణత, లోక్కమ్మ. సాయి హేమలత, సీరిష, హర్చన. ప్రమీల, మదవి, సాయి లీల. అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్‌ను హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి

**ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కత్తాలో ఆసుపత్రిలోనే ఓ జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలని ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం (ఏబీవీపీ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం , హత్య ఎంతో బాధాకరమని, ఇంత జరిగిన ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. ఆ



రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని , దుండగులు, రౌడీలు రెచ్చిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సోచనీయమన్నారు. డాక్టర్ హత్య జరిగితే 7 వేల మంది దుండగులు హాస్పిటల్ పైకి వెళ్లి దాడి చేస్తున్న కూడా అక్కడ ఉన్న పోలీస్, ఇంటలిజెన్స్ వ్యవస్థలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ అని కూడా చూడకుండా అతి కిరాతకంగా హింసించి హత్య చేసిన నిందితులను వెంటనే ఉరితీయాలన్నారు. ఇదంతా చూస్తుంటే పశ్చిమ బెంగాల్ లో శాంతి భద్రతల పరిరక్షించడంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వైద్యురాలి హత్య కేసుపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని నిందితులను కఠినంగా శిక్షించి బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి బతికే శివప్రసాద్, మహేష్, శివసాగర్, సాయి, కార్తీక్, వరుణ్, జయంత్, అంజి, అనుదీప్, వంశీ, గౌతమ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

### తహసీల్దారు శ్రీరాములు

**బిజినేపల్లి, అగస్టు 27 (జనం సాక్షి):**

అర్హులంతా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దారు జనుంపల్లి శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఓటుహక్కు నమోదుపై బీఎల్ ఓలకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలో ఉన్న 64 బూత్లకు బీఎల్‌ఓలను నియమించి ఆయా గ్రామాల్లో 2025, జనవరి ఒకటి లోపు 18 సంవత్సరాలు నిండే యువతీ యువకుల ఓటుహక్కు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటుహక్కు నమోదుకు ఫారం 6 దరఖాస్తు నింపి సంబంధిత బీఎల్ ఓ కు గానీ ఎన్నికల సంఘం యాప్లో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన యువతీ యువకులు ఓటుహక్కు నమోదు చేసుకొని ప్రజాస్వామ్యబద్ధంగా తమకు నచ్చిన వారిని పాలకులుగా ఎన్నుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ బాలరాజు, బి ఎల్ ఓ లు రజియా. శివ లీల. అనసూయ. విజయలక్ష్మి. నాగమణి. తిరుపతమ్మ. నిర్మల. సుచరిత. నీరజ. మల్లీశ్వరి. తదితరులు ఉన్నారు.

## జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా మాధవి

**మెదక్ బ్యూరో, ఆగస్టు 27( జనం సాక్షి):**



జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా మెదక లోని బాలుర జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ మాధవి మంగళ వారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ డిఐఈఓగా పనిచేసిన సత్యనారా యణ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేపడుతున్న నేపథ్యంలో జిల్లాలో సీనియర్ ప్రిని స్పాల్‌గా ఉన్న మాదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్య బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో మెదక్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు తనవంతు ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండే కళాశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కళాశాలలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలం గాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు డాక్టర్ శ్రీపతి సురేష్ బాబు ఆధ్వర్యంలో సంఘం నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిజీఎల్‌ఏ జిల్లా అధ్యక్షులు ఉస్మాన్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్, కోశాధికారి సంజీవ్ జిల్లా నాయకులు అజీమ్ పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

**వనపర్తి,ఆగష్టు27(జనంసాక్షి):**
ఆంక్షలు లేకుండా రూ. రెండు లక్షల వరకు గల రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని ఏఐకేఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ రైతు సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రాబర్ట్ మాట్లాడారు. రుణమాఫీకి రాష్ట్రంలో 43 లక్షల పైగా రైతులు అర్హత సాధించగా, ఆగస్టు 15 నాటికి 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు లక్షలకు పైగా ఉన్న అప్పును చెల్లిస్తేనే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఆంక్షలు పెట్టడమే కారణమన్నారు. రైతు పాస్ బుక్, బ్యాంకులో అప్పు ఖాతా పేర్లలో తప్పుల కారణంగా, రేషన్ కార్డు లేదని నెపంతో అప్పులు మాఫీ చేయలేదన్నారు.



చాలా సహకార బ్యాంకులో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అప్పులు మాఫీ కాలేదన్నారు. చాలామంది రైతుల అప్పుల వివరాలని ప్రభుత్వానికి పంపలేదన్నారు.రైతుల రుణమాఫీకి బ్యాంకులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల చాలామంది రైతుల అప్పు ఖాతాలో జమ కాలేదన్నారు. అర్హత ఉండి అప్పు మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఇండ్లకు వెళ్లి విచారణ చేసి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా అది అమలు కావడం లేదన్నారు. ప్రతి మండలంలో వందల కొద్దీ అర్హత ఉన్న మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేస్తున్నారన్నారు. రుణమాఫీ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రుణాలు ఇవ్వటం లేదని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ. 15000 ఇస్తామని ప్రకటించిన అభిప్రాయ సేకరణ పేరుతో కాలయాపన తగదన్నారు. ఈ వర్షాకాలం సీజన్ అయిపోవస్తున్న ఇంకా తేల్చకపోవడం సరికాదన్నారు. రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) నాగేష్ కు వినతిపత్రం సమర్పించారు ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, సిపిఐ పట్టణ కమిటీలు ధర్నాకు మద్దతు పలికాయి. .ఈ కార్యక్రమంలో జే రమేష్, శ్రీహరి, గోపాలకృష్ణ, ఎత్త మహేష్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి



## ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు

**మిడ్జిల్ ఆగస్టు 27 (జనం సాక్షి)**
మిడ్జిల్ మండలంలో ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని మిడ్జిల్ ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని బోయిన్ పల్లి గ్రామంలో గణేష్ మండపాల నిర్వహణ పై ఆయన అవగాహన కల్పించారు. గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు పెట్టుకుని అనుమతిని తీసుకోవాలి, అదేవిధంగా గణేష్ మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకొని నిమజ్జన సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా అందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని ఆయన సూచించారు. అనుమతి లేకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రశాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతమ్మ రవీందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచులు వస్పురి ఆంజనేయులు, బంగారు, బంగారు, రాజు నాయక్, అంజనేయులు, అఖిల్, సురేష్ నాయక్, శ్రీనివాస చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

## ఎస్ఐఎస్ఎమ్ నవీద్

**కృష్ణ ఆగస్టు 27 (జనం సాక్షి)**
కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామం సమీపంలో 167 సరిహద్దు చెక్ పోస్ట్ దగ్గర మంగళవారం కృష్ణ ఎస్సై ఎస్,ఎమ్ నవీద్ ఆధ్వర్యంలో కృష్ణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ..వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉపయోగించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు, అని సూచించారు.



వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అత్యవసర సమయంలో 100కు ఫోన్ చేసి మాట్లాడాలని ఎస్ఐ ఎస్ఎం నవీద్ తెలిపారు.

# రేపల్లేగా మారిన నారాయణపేట

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నారాయణపేట పట్టణం మరో రేపల్లెగా మారింది. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.సోమవారం అర్ధ రాత్రి చిన్ని కృష్ణుని దోలారోహణం కనుల పండువగా జరిపారు. మంగళవారం చౌక్ బజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఉత్సవాలను హరే రామ హరే కృష్ణ మఠం సభ్యులు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ప్రారంబించారు. సాయంత్రం లైన్ వాడ యువజన మండలి వివిధ సంఘాల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుని చిత్ర పటాన్ని ఊరేగిస్తూ పాటలు పాడుతూ గొల్ల భామల వేదాధారనలో నృత్యాలు చేస్తూ అలరించారు. లైన్ వాడ క్షత్రియ సమాజ్ యువక మండలి ఆధ్వర్యంలో చౌక్ బజార్లో మిత్ర మండలి 40 అడుగుల ఎత్తున ఏర్పాటు చేసిన పాల ఉట్టీని పిరమిడ్ లాగా ఒకరిపై ఒకరు నిలబడి



ఉట్టిని పగుల గొట్టి ఆకట్టుకున్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ సంఘాలకు చౌక్ బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మేమెంటోలు ప్రదానం చేశారు.

# చివరికి ధర్మమే గెలిచింది

## మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ,చివరకు ధర్మమే గెలిచిందని నారాయణపేట మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు కల్వకుంట్ల కవిత ఢిల్లీ మద్యం కేసులో 166 జైలు జీవితం



గడిపారు. సుప్రీంకోర్టు తీర్పుతో కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు కావడంతో ఆయన సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు



# భక్తి శ్రద్దలతో వరలక్ష్మీ పూజ

**వనపర్తి, ఆగష్టు 27 (జనంసాక్షి):**
స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబా మందిరంలో మంగళవారం ఉదయం 11 గంటలకు వరలక్ష్మీ పూజలు భక్తి శ్రద్దలతో జరిగాయి. ఈ సందర్భంగా సాయి సమాజానికి చెందిన భక్తులు స్వామి వారిని స్తుతిస్తూ భజనలు చేశారు. అనంతరము మంగళహారతి, తీర్థప్రసాదాల వితరణ, నారాయణ సేవ, ఆహారపు సేవ నిర్వహించారు.కృష్ణాష్టమి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక భజన, బాలవికాస్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్లుకొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ

**వీపనగండ్ల, ఆగస్ట్ 28 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే బోనాల పండుగను వీపనగండ్ల గ్రామ ప్రజలు సాంప్రదాయబద్ధంగా పోచమ్మ గ్రామ దేవతకు నైవేద్యం సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం వండి పోచమ్మ అమ్మవారికి సమర్పించి మాకు పంటలు బాగా పండాలని,



చిన్నపిల్లలను ఆయురారోగ్యాలతో చూసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకోవడం ఆనవాయితీ. అమ్మవారికి డప్పులతో భక్తులు పూనకాలతో పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాళ్నారు.

## ఘనంగా అక్షయ్ రెడ్డి టెక్నో ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు.

**మఖ్తల్ ఆగస్టు 27 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలో నెహ్రూ గంజ్ వెనకాల గల అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ లో రాధాకృష్ణ విగ్రహానికి డైరెక్టర్ అక్షయ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇన్చార్జ్ రమ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చిన్నారులు



రాధాకృష్ణ, గోపిక వేషధారణలో చిన్నారులతో పాటు పాఠశాల టీచర్స్ ఒకరితో ఒకరు పోటీపడి పాలుట్లు కొట్టారు. చిన్నారులు రాధ గోపిక వేషదారణలో దాండియా , బతుకమ్మ పాటలతో నృత్యం చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ పాఠశాల డైరెక్టర్ అక్షయ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.విజయ్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ రమ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేష్ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఈ విషయంలో అధికారులు, సిబ్బంది కలిసి పనిచేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు జరిగేలా భద్రతా చర్యలు చేపడుతున్నామని గణేశ విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్లు ముందుగా నిర్వాహకులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించాలని తెలిపారు. మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ బీజేపీ మెదక్ పంజా విజయ్‌కుమార్, కౌన్సిలర్లు ప్రభు రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, వంజరి రాజు, బొద్దుల కృష్ణ, అవారి శేఖర్, ఎకె. రెడ్డి,కసపురం మధు, రామగిరి శ్రీనివాస్, అరీఫ్ హుస్సియన్ (ఎడ్గా అధ్యక్షుడు) అరెళ్ల అరవింద్ గౌడ్ (బజరంగ్ దళ్) సయ్యద్ మున్నా (మాజీ కౌన్సిలర్) జాయ్ ముద్రే (సిఎస్ఐ) శాంసన్ సందీప్ (సిఎస్ఐ) అహ్మద్ (కాంగ్రెస్) పాల్గొన్నారు.

## రైతాంగానికి అండగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి..**

కొమ్మూరి ప్రతాపరెడ్డి రిజర్వాయర్ లోకి నీళ్లు వదిలిన సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి రిజర్వాయర్ ను సందర్శించి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్ మాట్లాడుతూ.. 2005 లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఈ ప్రాంత ప్రజలు పడుతున్న నీటి గోసను వివరించానని, సొంత ఖర్చులతో ప్రతిభావంతులైన ఇంజనీర్లతో ఎస్టిమేట్స్ వేసి ఇచ్చానని, ఇచ్చిన మాట తప్పకుండా వెయ్యి కోట్లతో రిజర్వాయర్ మంజూరు చేయించి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. బీడు భూములుగా ఉన్న ప్రాంతం పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలం అయిందన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం యొక్క ముఖ్య కారణం చేర్యాల, కొమరవెల్లి, బచ్చన్నపేట మండలాలకు సాగునీరు అందించడం కోసం, కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఈ నీళ్లను మాజీ మంత్రి హరీష్ రావు పెద్ద కాలువలు తవ్వి రిజర్వాయర్ కంటే ఎత్తైన ప్రాంతంలో ఉన్న సిద్ధిపేటకు దొంగతనంగా మళ్ళించాడని విమర్శించారు. ఈ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా తన అహంకారాన్ని ప్రదర్శిస్తూ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి అడ్డుకున్న రైతులపై కేసులు పెట్టించి ఇబ్బందులపాలు చేశారని గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పాటుపడుతూ వారికి కష్టం వస్తే వెంటనే అందిస్తానని ఎల్లవేళలా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగదీష్ మాట్లాడుతూ మొదటిసారి మా పాఠశాల నుండి సైకలింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన అనిత, జయలలితను, అందుకు కృషి చేసిన పిఈటి దామోదరును ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, పాఠశాల కరస్పాండెంట్ జగదీష్, ప్రిన్సిపల్ మైబోలి, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.



## ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, ఆగస్టు 27(జనం సాక్షి ):**

మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం అధికారులతో పరిశీలించారు. డిపార్ట్మెంటల్ తరగతి గదులు, ల్యాబులు , ప్రయోగశాలలు, వివిధ రకాల వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో అన్ని రకాల వసతులతో పాటు విద్యార్థులు నేర్చుకోవడానికి అనువైన అన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శివ దయాల్, ప్రిన్సిపల్ రవీందర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాలకు అనుమతులు

కొందరు మెడికల్ దుకాణాలు యజమానులు సొంత వైద్యం సైతం నిర్వహిస్తున్నారు. మెడికల్ దుకాణం లోని బెడ్లను ఏర్పాటు చేసుకొని రోగులకు ఇంజక్షన్లు సెలైన్లు పెడుతున్నారు మెడికల్ దుకాణం కు సాధారణ జ్వరం వచ్చి రోగి వెళ్తే అతని నుండి రూపాయలు 1000 నుండి రూపాయలు 2000 వరకు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. తీరా చూస్తే మెడికల్ షాప్ లో విక్రయించే మందులు సైతం జనరిక్ మందులు విక్రయిస్తూ రోగుల నెత్తిన శఠగోపం పెడుతున్నారు. జనరిక్ మందులను తక్కువ ధరకు విక్రయించాల్సిన మెడికల్ దుకాణాల యజమానులు ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తున్నారు ప్రైవేట్ లేబుల్ మందులు జనరిక్ మందులు తో రోగులను అందిన కాడికి దోచుకుంటున్నారు. అయినప్పటికీ ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఇవేమీ పట్టనట్లు మొక్కుబడి తనిఖీలతో అవినీతి మత్తులో మునిగిపోతున్నారు ప్రతి మెడికల్ దుకాణం నుండి నెలకు 5000 నుండి 10000 వరకు జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారికి యూనియన్ తరపున ముట్ట చెపుతున్నట్లు బహిరంగంగా మెడికల్ దుకాణాల యజమానులు తెలుపుతున్నారు . ప్రతి దుకాణంలో ఫార్మసిస్ట నిబంధనల ప్రకారం ఉండాలి కానీ జిల్లాలోని ఏ మెడికల్ దుకాణంలో కూడా ఫార్మసిస్టులు ఉండడం లేదు ప్రతి ఒక్క మెడికల్ దుకాణం అద్దె ప్రాతిపదికన ధ్రువపత్రాలు తీసుకొని నడిపిస్తున్నారు. ధ్రుపత్రాలు ఇచ్చినందుకు నెలకు 5000 రూపాయల వరకు అద్దె చెల్లిస్తున్నారు ఇలాంటి విద్యార్హతలు లేని వ్యక్తులు మెడికల్ షాపులు నిర్వహించడం వల్ల ఎక్స్పైరీ డేట్ అయిపోయిన మందులు విక్రయించడం నాసిరకం మందులు విక్రయించడం ఒక వైద్యులు ఒక మందు రాస్తే మరొక మందు ఇవ్వడం లాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి . ఇంకొందరు మెడికల్ దుకాణాల యజమానులు మరింత బరితెగించి ఒక్కో మెడికల్ దుకాణానికి నలుగురైదుగురు ఆర్.ఎం.పి పిఎంపీలను ఏర్పాటు చేసుకొని వారికి నెలనెలా కమిషన్లు చెల్లిస్తూ వారి వద్దకు వచ్చే రోజులు తమ మెడికల్ దుకాణంలోని మందులు కొనుగోలు చేసేలా ఒప్పందాలకుదురుచుకుంటున్నారు తమ వద్దకు పేషెంట్లను పంపే ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లకు సంవత్సర ప్యాకేజీలు చెల్లిస్తున్నారు ఒక్కో డాక్టర్కు సంవత్సరానికి 2 లక్షల నుండి 5 లక్షల వరకు సైతం గ్రామాలలో వారి క్లినిక్ కు అవసరమైన ఫర్నిచర్ ను దుకాణం ను సైతం మెడికల్ దుకాణాల యజమానులే ఏర్పాటు చేస్తున్నారు కరెంటు బిల్లులు అద్యలు సైతం మెడికల్ దుకాణాల నిర్వహకులే చెల్లిస్తుండడం కొల్చారం మండలం రంగంపేట లో ఒక మెడికల్ దుకాణం యజమాని తన వద్దకు వచ్చే రోగులకు మందులు తన మెడికల్ దుకాణంలో కొనుగోలు చేసేలా



చూడడం కోసం సంవత్సరానికి నాలుగు లక్షల రూపాయలు కు ఒప్పందం కుదుర్చుకోవడం విశేషం ఇలా ఒక్కో ఆర్ఎంపీకి వారి వద్దకు వచ్చే పేషెంట్ల సంఖ్యను బట్టి రెండు నుంచి ఐదు లక్షల వరకు గ్రామాలలో పట్టణాలలో అయితే ఐదు నుండి 10 లక్షల వరకు డబ్బులు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ మెడికల్ దుకాణాలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతి మెడికల్ దుకాణంలో ఫార్మసిస్టులు ఉండేలా చూడడంతో పాటు ఉద్యమరిక్ మందులను తక్కువ ధరకు అమ్మేలా బ్రాండెడ్ మందులను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మెడికల్ దుకాణాల లైసెన్స్ రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పెంచిన పన్నులను రద్దు చేయాలి..!

**తూప్రాన్, ఆగస్టు 27( జనం సాక్షి):**

తూప్రాన్ మున్సిపల్ అడ్డగోలుగా పెంచిన పనులను ఉపసంహరించుకోవాలని పాత పనులను అమలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో తూప్రాన్ బస్టాండ్ వద్ద నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పనులను పద్ధతి అంటూ లేకుండా విపరీతంగా పెంచారని విమర్శించారు. వారి అన్యాయులకు పన్నులను తగ్గించగా మరికొందరికి లెక్కలేని విధంగా పనులు పెంచారని ఆయన విమర్శించారు కేంద్రంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తో పాటు టిఆర్ఎస్ కౌన్సిలర్స్ నాయకులు ప్రజలు భారీ ఎత్తున అంబేద్కర్ విగ్రహం నుండి



మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో భారీగా పెంచిన పన్నులను తక్షణమే రద్దు చేయాల్సిందిగా ర్యాలీ ద్వారా నినాదాలు చేస్తూ మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కాజా మోహినొద్దీన్ కు పెంచిన పన్నులను తగ్గించాలని వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెదక్ మేడ్చల్ గజ్వేల్ సిద్ధిపేట కొంపల్లి వంటి ప్రాంతాలలో లేనివిధంగా పనులు పెంచారని విమర్శించారు కొన్ని కంపెనీలకు 11 లక్షల ఉన్న పనులను నాలుగు లక్షల తగ్గించాలని మరికొన్ని వాటికి 500 రూపాయలు ఉన్న పనులు నాలుగు లక్షలు చేశారని విమర్శించారు. తాను చేసిన ఆరోపణలపై నిరూపించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల వారి సంబంధించిన వారికి పనులను తగ్గించగా ఇతరులకు లెక్కలేని విధంగా పెంచారని విమర్శించారు ఎక్కడలేని విధంగా మున్సిపల్ లో తక్షణమే పనులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొంది అరుణ వెంకట గౌడ్, దుర్గారెడ్డి, ఉమా, సత్య, లింగం, మల్లేష్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించాలి

**సిద్ధిపేట టౌన్ ఆగస్టు 27 (జనం సాక్షి)**

మంగళవారం రోజున భారత్ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రారంభ సభ ను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తాటికొండ రవి, తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాము నిర్లక్ష్యం వల్ల అనేక సంక్షేమ హాస్టల్లో అరకొరకు వసతులతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారని హాస్టల్లో సరైన వసతులు లేక అనేక చోట్లలో ఫుడ్ పాయిజన్, పాముల కాటువేతకు గురై విద్యార్థులు చనిపోయిన ఘటనలు ఉన్నాయని అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు అద్దె భవనాల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించాలని, వర్షాకాలంలో దోమలు,సీజనల్ వ్యాధులు వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు దోమతెరలను ఆరోగ్య కిట్లను అందించకపోవడం శోచనియమని. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు, కలెక్టర్ లను సంక్షేమ హాస్టల్లో నిద్రించాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఏ జిల్లా కలెక్టర్ కూడా హాస్టల్లో నిద్రించకపోవడం బాధాకరమన్నారు తక్షణమే కలెక్టర్లు స్పందించి హాస్టల్ను సందర్శించి వాటి సమస్యల పరిష్కారాన్ని పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి సీఎం,అధ్యక్షులు గుడికందుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు,




సందీప్, నాగేష్ ,తిరుపతి, సహాయ కార్యదర్శిలు రంగస్వామి, సూరి ,తిరుపతి, గణేష్ ,వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, రవి, అల్తాఫ్, రాకేష్, రాజేష్, సాభన్, రేణుక, మౌనిక, హసీనా లతోపాటు వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 27 (జనంసాక్షి)**

2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవనంలో 29 న జరిగే ధర్నా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రకటించిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2 లక్షల రుణమాఫీ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 22 లక్షల మంది రైతుల ఖాతాలో 17,933 కోట్ల రూపాయలు జమ అయిందని అన్నారు. ఎన్నికల నాడు ఏకకాలంలో రైతుల 2 లక్షల పంట రుణాలను మాఫీ చేస్తానని



వాగ్దానం చేసి, ఆచరణలో కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ అమలు చేయలేదని విమర్శించారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 2.50 లక్షల మంది రైతులు ఉంటే, ఇప్పటి వరకు మూడు విడుతలలో 97,873 మంది రైతులకు 846. 31 కోట్ల రూపాయల మాత్రమే రుణమాఫీ అయిందని అన్నారు. ఇంకా వేలాది మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు రేషన్ కార్డు పరిగణలోకి తీసుకోవడంతో అనేకమంది రైతులకు రుణమాఫీ రాలేదు. ఆధార్, బ్యాంక్ అకౌంట్ ,పట్టాపాస్ బుక్‌లో తప్పులు ఉన్న రైతుకు రుణమాఫీ రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. టెక్నికల్ సమస్యను దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేయకపోవడం సరైనది కాదు.వెంటనే వాటిని కూడా సరి చేసి రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె రాజయ్య, మాణిక్యం, సాయిలు, నాయకులు పి.అశోక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలిలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి



**పద్మశాలి సంఘము రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 27 (జనం సాక్షి)**

పద్మశాలీ కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. నూతనంగా తెలంగాణ పద్మశాలి సంగం అధ్యక్షులు గా ఎన్నికైన రాజకుమార్ కు పెద్ద ఎత్తున బీరంగూడ పద్మశాలి భవన్ లో సన్మానం జరిగింది. పద్మశాలి సంఘము పట్టణం మండలం అధ్యర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాజకుమార్ మాట్లాడుతూ పద్మశాలి సంగం రాష్ట్ర అధ్యక్షులు గా అత్యధికముగా మెజారిటీ తో గెలిపించినందుకు ప్రత్యేజ ధన్యవాదములు తెలిపారు. పద్మశాలి కులస్తులు రాజకీయంగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సభ కు అధ్యక్షత వహించిన గౌరవ అధ్యక్షులు అదెల్లి రవీందర్, కొకలా శ్రీనివాస్, మకాం మల్లేష్ మాట్లాటతు పద్మశాలి భవనం కస్టపడి నిర్మించుకున్నామని భవనం అభివృద్ధి కి సహకారం అందించాలని కోరారు. పద్మశాలి సమాజానికి అన్ని రాజకీయ పార్టీలు గుర్తించే విదంగా కార్యక్రమం సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కొకలా శ్రీనివాస్ అదెల్లి రవీందర్, మకాం మల్లేష్, సంఘము అధ్యక్షులు వనం యాదగిరి, గొప్పదుర్గయ్య, లింగం, మహందర్, ఎల్లప్ప, అరిగే జ్ఞానేశ్వర్, చెన్న మోహన్, నర్సయ్య, వెంకట్ నారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.



## పురాతన..'ఆలయాలకు పునర్నిర్మాణం..!

**డాక్టర్ శ్రీ సిద్దేశ్వర మహారాజ్**

**న్యాల్ కల్, ఆగస్టు 27, (జనం సాక్షి)**

శతాబ్దాల క్రితం నిర్మితమై శిథిలావస్థలో చేరుకున్న పురాతన ఆలయాలను పునర్నిర్మాణం చేపట్టేందుకు తనవంతుగా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని ఝురాసంఘం మండలం, బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం డాక్టర్ శ్రీ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ భక్తులకు ఆశీర్వదించి ఆలయాల నిర్మాణాలకు అవసరమగు సూచనలు ఇచ్చారు. మంగళవారం న్యాల్ కల్ మండలంలోని రేజింతల్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పలు అమ్మవారి దేవత మూర్తుల ఆలయాల పునర్నిర్మాణ కోసం స్థానిక భక్తులు శ్రీ అవధూత శికామణి దత్తగిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజులను భక్తులు దర్శించుకున్న అనంతరం.. రేజింతల్ గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న అమ్మవారి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ భక్తులు ఆశ్రమ పీఠాధిపతుల దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఆశ్రమ పీఠాధిపతులు ఆలయాల పునర్నిర్మాణం, పునర్జీవనానికి తమవంతుగా పూర్తిగా సహకరిస్తామని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో భక్తులు శ్యామ్ రావు, జైపాల్, మోహన్ పాటిల్, కాశన్న, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర సమరయోధుని శతజయంతి వేడుకలు

**కౌడిపల్లి ఆగస్టు 27 (జనం సాక్షి)**



మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రైలాపూర్ గ్రామానికి చెందిన స్వతంత్ర సమయోధుడు, కమ్యూనిస్టు నాయకుడు రావి కోటేశ్వరరావు శత జయంతి వేడుకలు రాయిలాపూర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రావి కోటేశ్వరరావు ఒకప్పటి కమ్యూనిస్టు నాయకుడని ఆయన జీవితం నిడంబరంగా గడిచిందని, ఆయన చిన్నతనం నుండి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, అదే కాకుండా కమ్యూనిస్టు యోధులైన పుచ్చలపల్లి సుందరయ్యతో, మాకినేని బసవ పున్నయ్యతో, చంద్ర రాజేశ్వరరావుతో, సూరవరం ప్రతాపరెడ్డితో కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన శత జయంతి సభలో కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఆయన త్యాగాలను, ఆయన పోరాటాల స్మృతిని గుర్తు చేసుకుంటూ ఆయన ఫోటోకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రావి కోటేశ్వరరావు కుటుంబం, గ్రామ ప్రజలు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## నేడు కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**కోహీర్ ఆగస్టు 27(జనం సాక్షి)**



కోహీర్ మండలం బడంపేట గ్రామ శివారులోని దేవుని చెరువు కట్టపై నూతనంగా నిర్మించిన ఆలయంలో బుదవారం శ్రీ మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శివమూర్తి స్వామి తెలిపారు. వేద పండితుల మహా మంత్రోచ్చారణలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తామన్నారు. అమ్మ వారి సర్వదర్శనం అనంతరం తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ మహాయోగి మహాస్వామి జంగమయ్య గుట్ట తంగెడపల్లి, వైరాగ్య శిఖామణి అవధూత గిరిమహారాజ్ బర్దీపూర్, శ్రీ వీరేశ్వర శివాచార్య హీరేమాట్ పాల్గొంటారని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేసారు.



## సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన కొమ్మూరి

**చేర్యాల ఆగస్టు 27 (జనంసాక్షి):**

చేర్యాల మండల సీనియర్ జర్నలిస్ట్ తుంగ పవన్ కుమార్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ రఘునందన్ రాణాల తండ్రి తుంగ రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మృతుని కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, నాయకులు పుర్మ ఆగంరెడ్డి, మెరుగు శ్రీనివాస్, కరెడ్ల మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన

**కోహీర్ ఆగస్టు 27(జనం సాక్షి):**

శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బడంపేట గ్రామ శివారులోని శ్రీ భద్ర కాళి సమేత శ్రీ రాచన్న స్వామి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో లక్ష్య బిల్వాచన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష బిల్వార్చన కార్యక్రమం విజయ వంతంగా కొనసాగుతోంది. లక్ష లక్ష్యంతో చేపట్టిన బిల్వార్చన మంగళవారం నాటికి 2,32,800లకు చేరుకుంది. స్వామివారికి అభిషేకాలు అన్నపూజల అనంతరం మహిళలు స్వామి వారికి అత్యంత ఇష్టమైన బిల్వార్చన, కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. నెలాఖరు వరకు బిల్వార్చన మూడు లక్షలు దాటుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి తెలిపారు.

## ఇంటర్ బైపీసీలో స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**కోహెడ ఆగస్టు 27 (జనంసాక్షి):**

మండల కేంద్రం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల యందు ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ యందు షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులకు నాలుగు సీట్లు ఖాళీలు కలవు. సదరు అభ్యర్థులు కళాశాలలో ఈ నెల 29 న ఆసక్తి కలిగిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలో హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశమును షెడ్యూల్ కులాలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 29న స్పాట్ కౌన్సెలింగ్

**నారాయణపేట,జిల్లా బ్యూరో(జనంసాక్షి):**

2024-25 విద్యా సంవత్సరానికిగానూ నారాయణపేట పట్టణంలోని ఎర్రగుట్ట దగ్గర ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ,12 వోకేషనల్ 2 లో ఖాళీగా ఉన్న మొత్తం 14 సీట్లకు ఈనెల 29న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ యాదమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్పాట్ కౌన్సెలింగ్ కు హాజరయ్యే విద్యార్థులు టీసీ, బోనాఫైడ్, క్యాస్ట్, ఇన్కం, ఆధార్, పాస్ఫోటో తీసుకొని హాజరు కావాలని కోరారు. వివరాలకు 9704550219 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## డెంగ్యూ వైరస్ నిరోధాలపై అధ్యయనం

**పటాన్చెరు ఆగస్టు27(జనంసాక్షి)**

డెంగ్యూ వైరస్ నిరోధాలపై అధ్యయనం చేసి, విశ్లేషించి, ఔషధ రూపకల్పన విధానంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కె చంద్రప్రకాశ్‌ని డాక్టరేట్ వరించింది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డెంగ్యూ వైరస్ సంక్రమణ మానవులలో తీవ్రమైన జ్వర సంబంధమైన వ్యాధిని కలిగిస్తుందని, అది కొన్ని సార్లు ప్రాణాంతకంగా కూడా మారుతుంది అని ఆయన తెలిపారు. ఈ వైరస్ దోమల కాటు ద్వారా మానవులలో వ్యాపిస్తుందని, అది వేగంగా పునరావృతం అవుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం విశ్వవ్యాప్తంగా ఏటా సుమారు 39 కోట్ల మంది డెంగ్యూ బారిన పడుతున్నట్లు చెప్పారు. ఈ పరిశోధనలో ఎటువంటి విష ప్రభావం లేని డెంగ్యూ వైరస్ సమ్మేళన నిరోధకేతరాలను సాధించామని, ఈ శాస్త్రీయ ప్రయోగాలు రెండు అంతర్జాతీయ ప్రచురణలలో అంగీకరించబడ్డాయని తెలిపారు.